# హైదరాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టు




### మెట్రో రైలు ఎందుకు?

అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలలో 10లక్షల జనాభా దాటిన నగరాలలో ప్రయాణ రద్దీకి రోడ్లు తట్టుకోలేక పోవడం వల్ల మెట్రో రైలు వ్యవస్థలు నిర్మిస్తారు. ప్రపంచం మొత్తంగా 130 ప్రముఖ నగరాలలో మెట్రో రైళ్లు నడుస్తున్నాయి. మన దేశంలో 30 లక్షల పైగా జనాభా ఉన్న నగరాల లోనైనా కనీసం మెట్రో రైళ్లను నడపాలని భారత ప్రభుత్వం ఆశయం. ఇప్పటికే మెట్రో రైళ్లు కలకత్తా, ఢిల్లీ నగరాలలో చాలా విజయవంతంగా నడుస్తున్నాయి. ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారు. ముంబాయి, చెన్నై మరియు బెంగళూర్ నగరాలలో కూడా మార్గాలు నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు ఇప్పటికే ఇరుకుగాను, రద్దీగాను ఉండటంవల్ల వాహనాలు గంటకు10 కిలోమీటర్లు కూడా ప్రయాణం చేయలేని దుస్థితి ఉంది. మెట్రో రైలు గరిష్ట వేగం గంటకు 80 కిలోమీటర్లు మరియు సగటు వేగం 35 కిలోమీటర్లు. అందుకే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించుకొని హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో చక్కటి జీవన ప్రమాణం ఉన్ననగరంగా తీర్చి దిద్దటానికి మెట్రోరైలు అత్యవసరం.

### విజయం దిశగా

త్వరలో నగర ప్రజలకు ట్రాఫిక్ చిక్కులు తీరనున్నాయి. అనేకమైన బాలరిష్టాలు దాటి ఈ రోజు మన గౌరవ ముఖ్యమంత్రి ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారి సారథ్యంలో త్వరలో ఈ మెట్రో రైలును పట్టాలమీదకు ఎక్కించాలని దృఢ సంకల్పంతో ఉన్నారు.

### ఇదీ మన హైదరాబాద్ పరిస్థితి

నిజాం నవాబులచే 5లక్షల జనాభా కొరకు నిర్మించబడ్డ హైదరాబాద్ ఒక మహోన్నత నగరంగా ఇప్పుడు అన్నివైపులా విస్తరించింది. 625 చదరపు కిలోమీటర్ల మునిసిపల్ విస్తీర్ణంతోను 6,852 చదరపు కిలో మీటర్ల మెట్రో పాలిటన్ విస్తీర్ణంతోను ఇది ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ మహానగరంగా రూపాంతం చెందింది. 80 లక్షలకు పైగా జనాభాతో, వచ్చే దశాబ్దానికి కోటికి పైగా జనాబా ఉన్న ప్రముఖ ప్రపంచ నగరాలోల హైదరాబాద్ ఒకటి కానుంది. ప్రస్తుతం నగరంలో 28లక్షల వాహనాలున్నాయి. ప్రతి ఏటా మరో 2లక్షల వాహనాలు కొత్తగా చేరుతున్నాయి. సామాన్య మానవుడు కనీసం రోడ్డు దాటడానికి కూడా చాలా సమాయం నిరీక్షణలో ఉండవలసిన అవసరం కలుగుతోంది. వాతావరణ, శబ్ద కాలుష్యం వల్ల సగటు మనిషి ఆయుర్ధాయ ప్రమాణాలు కూడా తగ్గుచున్నాయి. శబ్ద, కాలుష్య రహిత, ప్రయాణం చేయగల్గినట్లయితే మనిషి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. దీనికి పరిష్కారం మెట్రో రైలు మాత్రమే.

### ప్రాజెక్టు ఆశయం

"నగర ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో మెరుగైన, సురక్షితమైన, అందరికీ అందుబాటులో ఉండే ప్రజా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేసి, హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడానికి దోహదం చేయాలనేది హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ప్రధానాశయం".

### ప్రాజెక్టు విశేషాలు

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యంలో రు.14,132 కోట్ల పెట్టుబడితో 71 కి.మి. పొడవున చేపట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తమ వంతు సహాయంగా రు.1458 కోట్లు (10శాతం) ఇస్తుండగా, మిగతా రు. 12674 కోట్ల ప్రాజెక్టు వ్యయం, అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిఉన్న ఎల్ & టి (కన్సెషనైర్ రాయితీదారు) భరిస్తారు.

మియాపూర్ నుంచి - ఎల్.బి.నగర్ : 28.81 కి.మీ. - 27 స్టేషన్లు - కేవలం 45 ని॥ ప్రయాణం (రోడ్డు మార్గం ద్వారా 1గం॥ 44ని॥లు) సికింద్రాబాద్ - ఫలక్‌నుమా : 14.78 కి.మీ.- 16 స్టేషన్లు - కేవలం 22ని॥ ప్రయాణం. (రోడ్డు మార్గం ద్వారా 1గం॥ 10ని॥లు) నాగోల్ - శిల్పారామం : 27.51 కి.మీ. -23 స్టేషన్లు - కేవలం 39ని॥ ప్రయాణం. (రోడ్డు మార్గం ద్వారా 1గం॥ 26ని॥లు)

### మహానగరానికి మణిహారం ఈ మెట్రోరైలు ప్రాజెక్టు

ఇంతటి భారీ ప్రాజెక్టును ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యంలో భారత ప్రభుత్వం





ఆమోదించడం ప్రప్రథమం. అలాగే ప్రపంచ చరిత్రలో ఇది ఒక అరుదైన విషయం. జంట నగరాలలో నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు మెట్రోరైలు ప్రాజెక్టుతో తగిన పరిష్కారం లభిస్తుందని నిపుణుల అభిప్రాయం. మెట్రోరైలు వ్యవస్థ ఏర్పాటుతో హైదరాబాద్ ఒక ప్రముఖ అంతర్జాతీయ నగరంగా విరాజిల్లుతుంది.

మెట్రో రైలు పనులు

మెట్రో రైలు పనులు చాలా చురుకుగా జరుగుతున్నాయి. ఇంత క్రితం చేపట్టిన రోడ్ల విస్తరణ పనులూ, భూసామర్థ్య పరీక్షలు ముగింపు దశకొచ్చాయి. భూగర్భ కేబుల్స్, డ్రైనేజీ, వాటర్‌లైన్ల తొలగింపు జరుగుతోంది. మార్గంలో ఉన్న పెద్ద చెట్లను తొలగించి వాటిని మరోచోట నాటే పనులు దాదాపుగా పూర్తయ్యాయి. ప్రస్తుతం మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన అత్యంత కీలక దశ పనులు కొనసాగుతున్నాయి.

ఉప్పల్ దగ్గర తొలి పిల్లర్

ఏప్రిల్ చివరి వారంలో ప్రాజెక్టు పనులకు సంబంధించి తొలి పిల్లర్ నిర్మాణాన్ని ఉప్పల్‌లో ప్రారంభించడం జరిగింది. మొదటి దశ అయిన ఉప్పల్ - మెట్టుగూడ (8కి॥మీ॥) పనులు శరవేగంగా సాగుతునాయి. మెట్రో మూడు కారిడార్లలో మొత్తం 2500 పిల్లర్ల నిర్మాణం చేపట్టాల్సిఉంది.

గౌరవ ముఖ్యమంత్రి, తదితర ప్రభుత్వ పెద్దల అండదండలతో మెట్రో ప్రాజెక్టు అనేక అవరోధాలను అధిగమించి, భూసేకరణ పనులన్నీ దాదాపుగా పూర్తయ్యాయి. ఇప్పటి వరకూ ఎల్అండ్‌టీ సంస్థకు 90శాతం భూములను అప్పగించడమైంది. ఉప్పల్ దగ్గర 100 ఎకరాలు, మియాపూర్ దగ్గర 104 ఎకరాలు అందజేయడ మైంది. మొత్తం మెట్రో ప్రాజెక్టు పనులను మూడు కారిడార్‌లలో ఆరు దశలలో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించడమైంది. ఈ పనులన్నీ నిర్దేశించిన లక్ష్యం కంటే ముందుగానే ప్రారంభించి స్థానిక ప్రజానీకానికి అంకితమివ్వగలమని మా ప్రగాఢ విశ్వాసం. ఈ మేరకు మెట్రో పనుల పురోగతిని పరిశీలించేందుకు, తగిన సత్వర నిర్ణయాలు



ఎప్పటికప్పుడు తీసుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి అధికారుల స్థాయీ సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది.

కారిడార్-1- మియాపూర్-ఎల్బీనగర్... (28.78కి.మీ.) :


ఈ మార్గంలో మొత్తం 27 స్టేషన్లున్నాయి. అవి మియాపూర్, జె.ఎన్.టి.యు.కాలేజ్, కే.పి.హెచ్.బి. కాలనీ, కూకట్‌పల్లి, బాలానగర్, మూసాపేట్, భరత్‌నగర్, ఎర్రగడ్డ, ఇ.ఎస్.ఐ. హైస్పిటల్, ఎస్.ఆర్.నగర్, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఎర్రమంజిల్, ఖైరతాబాద్, లక్డి-కా-పూల్, అసెంబ్లి, నాంపల్లి, గాంధీ భవన్, ఉస్మానియా మెడికల్ కాలేజి, మహాత్మగాంధీ బస్ స్టేషన్, మలకేపేట్, న్యూమార్కెట్, మూసారాంబాగ్, దిల్‌షుక్‌నగర్, చైతన్యపురి, విక్టోరియా మెమోరియల్, ఎల్.బి.నగర్.

కారిడార్-2-జేబీఎస్-ఫలక్‌నుమా... (14.78 కి.మీ):

ఈ మార్గంలో మొత్తం 16 స్టేషన్లున్నాయి. జె.బి.యస్, పేరేడ్‌గ్రౌండ్స్, సికింద్రాబాద్, గాంధీ హాస్పిటల్, ముషీరాబాద్, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, నారాయణగూడ, సుల్తాన్‌బజార్, మహాత్మాగాంధీ బస్ స్టేషన్, సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషేర్‌గంజ్, జంగంమ్మెట్, ఫలక్‌నుమా.

కారిడార్-3-నాగోల్-శిల్పారామం...(27.5కి.మీ) :

ఆ మార్గంలో మొత్తం 23 స్టేషన్లున్నాయి. నాగోల్, ఉప్పల్. సర్వే ఆఫ్ ఇండియా,



ఎన్.జి.ఆర్.ఐ., హబ్సిగూడా, తార్నాక, మెట్టుగూడ, సికింద్రాబాద్, పేరేడ్‌గ్రౌండ్స్, ప్యారడైజ్, రైసూల్‌పురా, ప్రకాశ్‌నగర్, బేగంపేట్, అమీర్‌పేట్, మధురానగర్, యూసఫ్‌గూడా, జూబ్లిహిల్స్, రోడ్డు.నెం.5.జూబ్లిహిల్స్ చెక్‌పోస్టు, పెద్దమ్మగుడి, మాదాపూర్, దర్గ చెరువు, హైటెక్‌సిటీ, శిల్పారామం.

ఆరుదశలలో పనులు

మొత్తం ప్రాజెక్టు పనులను ఆరు దశలలో చేపట్టనున్నారు.

| | | |
|---|---|---|
| 1. ఉప్పల్ - మెట్టుగూడ... | 8 | కి.మీ. |
| 2. మియాపూర్ - అమీర్‌పేట... | 11 | కి.మీ. |
| 3. మెట్టుగూడ- అమీర్‌పేట... | 10 | కి.మీ. |
| 4. అమీర్‌పేట -శిల్పారామం... | 9.51 | కి.మీ. |
| 5. అమీర్‌పేట - ఎల్బీనగర్... | 17.87 | కి.మీ. |
| 6. జెబిఎస్ - ఫలక్‌నుమా... | 14.78 | కి.మీ. |

కాగా, మొదటి దశలో ఉప్పల్ - మెట్టుగూడ... 8 కి.మీ., మియాపూర్ - అమీర్ పేట... 11కి.మీ. పనులను రాబోయే రెండున్నర సంవత్సరాల్లో అంటే 2014 డిశంబర్ నాటికి పూర్తి చేసి స్థానిక ప్రయాణీకులకు అందుబాటులో ఉంచాలన్నది మా లక్ష్యం.

ప్రతి ఐదు నిమిషాలకు ఒక రైలు

1. రైలులో ఏకకాలంలో రమారమిన 2000 మంది ప్రయాణించవచ్చు.

2. సగటున మూడు నుంచి ఐదు నిమిషాలకు ఒక రైలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు.

3. 2ని॥ల ఫ్రీక్వెన్సీతో నిర్మించబడే మెట్రో రైల్లో గంటకు 60,000 మంది వరకు ఒకొక్క వైపు ప్రయాణించవచ్చు.

చారిత్రక కట్టడాలకు ఎలాంటి హానీ ఉండదు...

మెట్రో మూడు కారిడార్లలో వచే చారిత్రక కట్టడాల ఉనికికి ఎలాంటి హానీ జరగదని, చారిత్రక వారసత్వ కట్టడాలను అభిమానించే వారందరికీ ప్రభుత్వపరంగా హామీ ఇస్తున్నాం. చారిత్రక కట్టడాలకు సుమారు 50నుండి 150 మీటర్ల దూరం నుంచి మెట్రోలైన్ వెళుతుంది. ఇందుకు సంబంధించి అన్ని జాగ్రత్త చర్యలు మెట్రో ప్రాజెక్టు తీసుకుంటుంది.

జంక్షన్‌ల అభివృద్ధి...

కూకట్‌పల్లి వై జంక్షన్, జేఎంటియూ జంక్షన్, ఎంజే మార్కెట్, ఖైరతాబాద్, ఎర్రగడ్డల్లో నూతన ఫ్లైఓవర్ల నిర్మాణంతో పాటు మెట్రో రైలు మార్గంలో అనేక ప్రధాన కూడళ్లను అంత్యంత ఆధునిక రీతిలో ఆధునికరించే పనులు చేపడుతుంది.

సైకిల్ ట్రాక్లు - స్కైవేలు...

మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలో సైకిల్ ట్రాక్సులు, స్కైవేలు, ఎస్కలేటర్లు, మెర్రీ గో రౌండ్ బస్సులు, సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా, ఇలా ఎన్నో అత్యంత ఆధునిక ఏర్పాట్లు ప్రతిపాదించడమైంది.

మెట్రో స్టేషన్ల నిర్మాణంలో సంపూర్ణపర్యావరణ సమతుల్యతను పాటిస్తూ, అదే సమయంలో హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించేలో తగిన ఏర్పాటు జరిగింది.

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు జంటనగరాల్లో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపించ -బోతోంది.

ఈ ప్రాజెక్టు రాష్ట్ర చరిత్రలోనే ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టనుంది. హైదరాబాద్ అంతర్జాతీయ నగరం కానుంది. రాబోయే ఐదు సంవత్సరాలలో పూర్తికానున్న మెట్రో ప్రాజెక్టువల్ల యువత ఎందరికో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సుమారు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

అంతేకాదు సుమారు 50వేల కోట్ల రూపాయల మేరకు క్రొత్తగా పారిశ్రామికాభివృద్ధిలో ఔత్సాహికుల నుండి పెట్టుబడులు రాగలవని ప్రాథమిక అంచనా.